19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలి

- న్యాయవాదులను కోరిన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** పట్టభద్రులు డా.వి. నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల కోర్టు ఆవరణలో పట్టణానికి చెందిన న్యాయవాదులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. 2019లో తన గెలుపుకు న్యాయవాదులు తోడ్పాటు అందించారని, ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం కోర్టు భవనంలో పలు మరమ్మత్తులకు నిధులు కేటాయించానని,కోర్టు పైఅంతస్తు నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని, ఈ విషయాన్ని సీఎం రేవంత్రెడ్డి దృష్టికి నిధులు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. గత ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపినట్లు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డి మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



- నరేందర్ రెడ్డి గెలిస్తేనే సమస్యలు పరిష్కారం
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- కరీంనగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్రంలో

# పట్టభద్రులు కీలక పాత్ర



**చురకలు కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 24 :** తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డికి మీరిచ్చే ఒక్క అవకాశం.. తెలంగాణ విద్యావ్యవస్థలో మార్పుకు ముందడుగన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు.


**ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం.. "**

కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు.. ఇక ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదు. మా ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశాం.

2లో

## ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున

2లో

## పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్
- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు
- రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 24 :** ఈ నెల 27న జరిగే మెదక్ -నిజామాబాదు -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా

2లో

## గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 24 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాజపా అభ్యర్థి అంజిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డీ అన్నారు. ఈ మేరకు సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వివిధ ఆ గ్రామాల ప్రబారీలతో కలిసి మేడిపల్లి,సత్తక్కపల్లి, వేంపేట్,చింతలపెట్,చౌలమద్ది, కొండ్రికర్ల, కోనరావుపేట్,జగ్గాసాగర్,మెట్లచిట్టాపూర్, రంగారావుపేట్,ఆత్మకూర్,ఆత్మనగర్, బండలింగాపూర్,విటంపేట్ గ్రామాలలో పట్టభద్రులను కలిసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన అంజిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల మండల కన్వీనర్ జంగిడి శ్రీధర్,ఆయా గ్రామాల ప్రబారీలు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులుగా దేవేందర్

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 24 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్ పల్లి మండల అధ్యక్షులుగా చింతకుంట దేవేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం జాతీయ అధ్యక్షులు జాజల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ఆదేశాల మేరకు నూతన మండల అధ్యక్షులుగా చింతకుంట దేవేందర్, నియమాకం అయినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లా వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బొమ్మల శంకర్,మామిడాల శిరీష్,ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్,సదానందం తదితరులున్నారు.

## పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

**మొదటి పేజీ తరువాయి...**ఉండాలని, కళ్యాణ మండపాలు, హొటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## రంజాన్ సందర్భంగా అన్ని సౌకర్యాలను కల్పించండి

### -మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి హుజురాబాద్, ఫిబ్రవరి, 24:** సోమవారం రోజు సాయంత్రం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ సమ్మయ్యకు కలిసి హుజరాబాద్ పట్టణంలో ఉన్న 5 మసీదుల వద్ద విధి దీపాలు పరిశుభ్రత బీజింగ్ పౌడర్ ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా ఈద్గా ఆవరణములు ముస్లింల సమాధుల వద్ద తుమ్మ చెట్లకు గడ్డిని పిచ్చి చెట్లను అన్నిటిని తొలగించి పరిశుభ్రత చేపట్టాలని రంజాన్ పండుగ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఈద్గా ఆవరణములో మంచినీటి సరఫరా పెండల్స్ సౌండ్ సిస్టమ్స్ ఈద్గా ఆవరణములో కలరింగ్ కూలర్స్ ఇవి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఈరోజు హుజరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు కలిసి హుజరాబాద్ జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు మహమ్మద్ రఫిక్ మున్నా మహమ్మద్ హబీబ్ మహమ్మద్ ఇర్ఫాన్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్ యాసిన్ ఖాన్ అరిషత్ జమీల్ మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అజీమ్ తదితరులు కమిషనర్ సమ్మయ్యను కలిసిన వారిలో ఉన్నారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హుజురాబాద్ జామీ మజీద్ ఈద్గా కబ్రిస్తాన మేనేజ్మెంట్ కమిటీ తరఫున ఒక రిప్రజెంటేషన్ అందజేసినారు మీ యొక్క సమస్యల పరిష్కారం కొరకు నా వంతు నేను నా సిబ్బంది కృషి చేస్తామని కమిషనర్ సమ్మయ్య జామి మజీద్ కమిటీ కు హామీ ఇచ్చారని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల కు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందం తో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనం లోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదేనన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూపరిండెంట్ ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులు కీలక పాత్ర

**మొదటి పేజీ తరువాయి...**

**నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు..**

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్ కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చాం..పారా అథ్లెట్ వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటిస్థలం తో పాటు 25లక్షల నగదు అంద జేశారు..

**- కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కొట్ల వడ్డీ**

26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం.కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనజీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేశాం. వందేళ గా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం" అని రేవంత్ అన్నారు.తెలంగాణలో మోదీ ఉద్యోగాలు ఇచ్చింది ఇద్దరికే.. తెలంగాణలో 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక 55వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాలలో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు."11 ఏళ్ల మోదీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారు? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు?2014, 2019 ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పారు. ఆ లెక్కన 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణలో రెండు ఉ ద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఒకటి కిషన్రెడ్డికి.. మరొకటి బండి సంజయ్కు. వీరికి కాకుండా ఇంకెవరికైనా ఇచ్చారా? ఇన్ని వేలమందికి ఉద్యోగాలు ఇవ్వని భాజపాకు ఓటు అడిగే హక్కు ఎక్కడిది?మా ప్రభుత్వం వచ్చాక మొత్తం 55,163 మందికి ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు టెట్ నిర్వహించాం. 11 వేల మంది టీచర్ల నియామకం చేపట్టాం. పోలీసుశాఖలో 15 వేల మందికి ఉ ద్యోగాలు ఇచ్చాం. 6వేలకు పైగా పారామెడికల్ సిబ్బందిని నియమించాం. నేను చెప్పింది అబద్ధమైతే మాకు ఓటు వేయొద్దు. నిజమని నమ్మితే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి.గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ-రేసు కేసులు పెడితే.. పేపర్లన్నింటినీ ఈడీ తీసుకెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకుని లోక్సభఎన్నికల్లో భాజా ప్రభాకర్రావు, కేసులో నిందితులుగా ఉన్న మంత్రి బండి సంజయ్ ఎందుకు భారత్కు రప్పించడం లేదు? వాళ్లని మన దేశానికి రప్పించండి.. ట్యాపింగ్ కేసులో ఏం చేయాలో మేం అది చేస్తాం. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అడ్డంగా పడుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి, ఈటల కలిసి రాష్ట్రం అభివృద్ధి కాకుండా కుట్రలు చేస్తున్నారు. హైటెక్ సిటీ కట్టింది మేమే. ఫ్యూచర్ సిటీ కట్టేది కూడా మేమే" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నరేందర్ రెడ్డి గెలుపుతో నిరుద్యోగులకు ధీమా

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఫిబ్రవరి 24 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి గెలిస్తే నిరుద్యోగ పట్టభద్రులకు అండగా ఉంటారని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు ఎన్వీ గార్డెన్స్ లో పట్టభద్రులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 27న జరగబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్



పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తారన్నారు. నరేందర్ రెడ్డి ఉపాధ్యాయుడుగా కొనసాగుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలకు అధిపతిగా ఎదిగారని, తన విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా అనేక మంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంతే కాకుండా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 5వేల మందికి నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చి వారి జీవితాలను చక్కదిద్దారన్నారు. కష్టపడే తత్వం గల నరేందర్ రెడ్డి కష్టం విలువ తెలుసని, నిరుద్యోగుల బాధలను అర్థం చేసుకోగలరన్నారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అండతో పట్టభద్రుల సమస్యలన్నింటిని తీర్చగలుగుతారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**-కొత్త అక్రిడేషన్‌లు జారీ చేయాలి**
**-జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకుల వినతి**



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 24 :** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడి యాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, కనీస సమస్యల ను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడబ్ల్యూ జేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్లాల జైపాల్ ఆరోపిం చారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో బాగంగా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు.అనంతరం జైపాల్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాల న్నారు. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయ కుండా రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వన్ని జైపాల్ కోరారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు.మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలన్నారు. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్య లను పరిష్కరించేలా మీరు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాకు రాజలింగం, కోశాధికారి మేన్నేని శ్రీనివాసరావు,ఆముద లింగారెడ్డి, వేముల కృష్ణ కుమార్, రేణిగుంట శ్రీనివాస్, ఉత్తం మహేశ్, ముల్క రాజేశం, మాణిక్యం గంగాధర్, ఓల్లాల రాజశేఖర్,బొల్లం అజయ్ కుమార్, చింతలపల్లి సతీశ్,అబ్బాడి సోమేశ్వర్, జాగర్ల మనోజ్ కుమార్, కుర్మ రమేశ్, అట్లా నగేశ్, పల్లెలక్ష్మినారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నారి న్యాయ్ సమ్మేలన్‌తో మహిళా కాంగ్రెస్ పటిష్టత

**-జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా**
**-పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి**



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 24 :** నారి న్యాయ్ సమ్మేలన్ తో మహిళా కాంగ్రెస్ పటిష్టత పెరిగిందని జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబా అన్నారు.సోమవారం హైదరా బాద్‌లో గాంధీ భవన్‌లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశానికి ఆల్క లంబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాకు చెందిన మాజీ జెడ్పిటిసి,సర్పంచ్,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభా రాణి ఆల్క లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావులను సన్మానించారు .అల్క లంబా మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో సభ్యత్వం నమోదును పెంచి మహి ళా కాంగ్రెస్ బలోపేతంకు కృషి చెయ్యా లన్నారు.మహిళా అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని సూచిం చారు. మహిళల సంక్షేమం కోసం తెలంగాణా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిం దని,పథకాలను గడప గడప తీసుకెళ్లి మహిళలకు వివరించిచేరువ కావాలన్నారు.

# గల్ఫ్‌లో పెంచిన ఇండియన్ పాస్‌పోర్ట్ ఫీజును తగ్గించాలి

**-పేద గల్ఫ్ కార్మికులపై నాలుగు రెట్ల ఫీజుల భారం**

**రామ కిష్టయ్య సంగన భట్ల...9440595494**



కేంద్ర ప్రభుత్వం కొత్త అవుట్ సోర్సింగ్ విధానంతో గల్ఫ్ దేశాలలో పాస్ పోర్ట్, కాన్సులర్ సేవలను ప్రైవేటీకరించి నాలుగు రెట్ల ఫీజులు పెంచడం పట్ల ప్రవాసి కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పెంచిన పాస్ పోర్ట్, కాన్సులర్ సేవల ఫీజులను వెంటనే తగ్గించాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కు సోమవారం మెయిల్ ద్వారా, 'ఎక్స్' వేదిక ద్వారా విజ్ఞప్తి చేశారు.విదేశీ మారక ద్రవ్యాన్ని పొందే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ప్రవాస భారతీయులు 2024లో 129 బిలియన్ యుఎస్ డాలర్ల (11 లక్షల 22 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని భారత్ కు పంపారు. ఇది భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 3.4 శాతం.ఇందులో సగానికి పైగా సొమ్ము యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమాన్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాల నుంచే వచ్చింది. ప్రవాసి కార్మికులు దేశానికి ఆర్థిక జవాన్లుగా నిలుస్తు న్నారు. గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని భారత ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా యి.ఏటా 26.6 బిలియన్ యూఎస్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న బంగ్లాదేశ్ ప్రపంచంలో ఆరవ స్థానంలో ఉన్నది. విదేశాల నుంచి ఫారెక్స్ పంపిస్తున్న తమ ప్రవాసీలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం 2.5 శాతం ప్రోత్సాహకం ఇస్తున్నది. మనకంటే చాలా చిన్న దేశం బాంగ్లాదేశ్ తమ ప్రవాసులకు ప్రోత్సాహకాలు ఇస్తుంటే భారత్ మాత్రం ఎన్నారైలను పీడిస్తున్నదని భీంరెడ్డి అన్నారు.ఇప్పటికే తక్కువ వేతనాలు, జీతం దొంగతనం (వేజ్ థెఫ్ట్), రుణ బానిసత్వం, బలవంతపు శ్రమ, పెరుగుతున్న జీవన వ్యయంతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు పాస్ పోర్ట్, కాన్సులర్ సేవల ఫీజుల పెంపు మరింత అన్యాయం చేస్తుంది. ప్రవాసి కార్మికులు తమ ఆరోగ్యాన్ని, యవ్వ నాన్ని, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసినందుకు వారికి భారత ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని మంద భీంరెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవాసి కార్మికులకు సహాయం చేయడానికి బదులుగా, వారిని ప్రైవేట్ ఔట్ సోర్సింగ్ కంపెనీలకు ఆదాయ వనరులుగా మారుస్తున్నారని ఆయన విమర్శిం చారు.గల్ఫ్ దేశాలలో ఇండియన్ పాస్ పోర్ట్, కాన్సులర్ సేవల ఫీజు పెంపు ఈ విధంగా ఉన్నది. సౌదీ అరేబియా లో 200-300 రియాళ్లు (గతంలో 50-75), యూఏఈ లో 200-350 దిర్హ ములు (గతంలో 50-100), ఓమాన్ లో 25-35 రియాళ్లు (గతంలో 5-10), బహరేన్ లో 20-30 దీనార్లు (గతంలో 5-10), ఖతార్ లో 150-200 రియాళ్లు, కువైట్ లో 23.750 దీనార్లు వసూలు చేస్తున్నారు.గల్ఫ్ కార్మికుల జీవితాలపై ప్రభావం చూపే ఇంత ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వాలను, వలస కార్మికుల హక్కుల సంఘాలను, పౌర సమాజ సంస్థలను, వలస కార్మికులను ఎందుకు సంప్రదిం చలేదు. పారదర్శ కత, వాటాదారుల ప్రమేయం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని భీంరెడ్డి డిమాండ్ చేశారు.

## వైభవంగా శివాలయం వార్షికోత్సవ ఉత్సవాలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఫిబ్రవరి 24 :** కొడిమ్యాల మండలంలోని హిమ్మత్గారావుపేట గ్రామంలో శివాలయంలో వార్షికోత్సవ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 24 నుండి 27 వరకు స్వామివారి పల్లకిసేవ, శోభాయాత్ర, నిత్యపూజ కార్యక్రమాలు, అభిషేకం, పుష్పాలంకరణ, నవగ్రహ మండప ఆరాధన, 41 కలిశ స్థాపన, మహాగౌరీ పూజ, అగ్ని ప్రతిష్ట, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు హజరై విజయవంతం చేయాలని కోరారు. సోమవారం జరిగిన పూజ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పూడురులో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఫిబ్రవరి 24 :** కొడిమ్యాల మండలంలోని పూడురు గ్రామంలో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు అనుమల్ల అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాకర్ రెడ్డి, ఐలయ్య, మల్లేశం, మధు, మహేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 24 :** మెట్ పల్లి మండలంలోని చింతలపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం స్వామివారిని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు జువ్వాడి కృష్ణారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజోజి భూమయ్య, పసుల కృష్ణప్రసాద్, డబ్బా రాజేష్, మహిపాల్యాదవ్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలను వేధించిన కేసులో నిందితునికి జైలుశిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన విద్యార్థినిలను వేధించిన కేసులో నిందితునికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించారు. ధర్మపురికి చెందిన ఓడ్డేటి చంద్రలేజ అనే వ్య క్తి స్కూల్ విద్యార్థినిల అసభ్యకరంగా సైగలు చేస్తూ వెంటపడి వేధించడంతో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా కేసును విచారించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితునికి 20 రోజుల జైలుశిక్ష, రూ.26వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి సిపిఎస్ ఉద్యోగుల సంపూర్ణ మద్దతు

**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి, 24 :** ఈరోజు కరీంనగర్ పట్టణంలో, ఫిబ్రవరి 27న జరగనున్న కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రులు ఎన్నికల్లో మంత్రి వర్యులు గౌ.దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ తో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారి దృష్టి కు సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లడం



జరిగింది. దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్ లో ఓపిఎస్ పునరుద్ధరించినరాజస్థాన్ ఛత్తీస్ ఘడ్ , ఝూర?ండ్ రాష్ట్రాల మాదిరి తెలంగాణలో కూడా పాత పెన్షన్ పునరుద్ధరించాలని,కేంద్ర ప్రభుత్వ ఆఫీస్ మెమోరాండం నెం.57/05/2021 అనుగుణంగా 2003 డి ఎస్ ఇ వారికి, పోలీస్, వైద్య మరియు టెక్నికల్ సమస్యలతో ఓపిఎస్ కు దూరం అయిన వారికి తక్షణ పాత పెన్షన్ అమలు చేయాలని,మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచింగ్ స్టాఫ్ కు, గురుకుల సొసైటీలి లోని ఉపాధ్యాయ సిబ్బంది జీతాలను 010-జీతాలు హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా చెల్లించాలని అభ్యర్థించారు.వీటికి మంత్రి సానుకూలంగా స్పందించారు.అతి త్వరలో వీటిని నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పాత పెన్షన్ పునరుద్ధరణ ప్రకటించినట్లు ఓ పి ఎస్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఏప్రిల్ ఒకటి నుండి రాబోతున్న యూపీఎస్ ను అడ్డుకోవాలని మంత్రితో కోరినట్లు తెలిపారు.60 వేల ఓట్లు ఉన్న సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు తప్పని సరి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ను గెలిపించుకోవలని పిలుపునిచ్చారు

# పట్టణ ప్రజలందరు సకాలంలో పన్నులు చెల్లించాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** పట్టణ ప్రజలందరు సకాలంలో పన్నులు చెల్లించాలని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ చిరంజీవి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు చేస్తున్న పన్ను వసూళ్లను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరు సకాలంలో ఆస్తి పన్నులు, ఇతర పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆస్తి యాజమానికి



సంబంధించిన ఏమైనా చిన్న చిన్న సవరణలకు ప్రత్యేక రెవెన్యూ కౌంటర్ ఏర్పాటు చేశామని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలో రూ.1301.61 లక్షల మొత్తానికి రూ.664.90లక్షల ఇంటిపన్నులను వసూలు చేశామని, మార్చి మొదటి వారంలోగా పూర్తిస్థాయి లో పన్నులను వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. వార్డుల వారిగా బిలకలెక్టర్, వార్డు అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఆస్తి పన్ను వసూలుకు అందుబాటులో ఉంటారని, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకొని సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు కనుకయ్య, గోపాల్, వార్డు అధికారులు,బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఈనెల 24 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ - ఉమెన్స్ ప్రాస్పరిటి (ఆర్థిక అక్షరాస్యత - మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడప్రతిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధు సూదన్ తో కలిసి కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా



చెప్పవద్దని సూచించారు. అనంతరం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని, రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలను నివారించడానికి మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

# శ్రీ అమరేశ్వర ఆలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ అమరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవా రం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రత్యే కంగా అలంకరించిన పెళ్లి మండ పంలో ఉత్సవమూర్తులనుంచి ఆలయ అర్చకులు గంట్యాల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య కళ్యాణం కన్నులపండుగగా జరిపిం



చారు. స్వామి వారి కళ్యాణానికి అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు. కళ్యాణం వీక్షించిన భక్తులు స్వామి వారికి కట్నకానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు.అనంతరం ఆలయకార్య నిర్వాకులు అన్నప్రసాదవితరణ గావించారు. సాయంత్రం గ్రామం లోపార్వతి పరమేశ్వరులనుపల్ల కిలో ఊరేగిస్తూ నిర్వహించిన శోభ యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివనామస్మరణతోపురవీధులుమారు మోగాయి. ఆలయ కమిటీ చైర్మన్ బందారి గంగాధర్, మేరుగు మురళిగౌడ్ గంట్యాల రాజేందర్, పత్తిపాక వెంకటేష్, పెద్దూరి భరత్, గంద్ర శ్రీకాంత్ రావు,జూపాక కుమార్, బందారి శనకరయ్య,వెంకటేష్, మహేష్, సంతోష్, చిలుకలయ్య, సందీప్ రెడ్డి, శివమాల దారణ స్వాములు, భక్తులుపాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితులకు జైలు శిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో ముగ్గురు రైతులకు చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ నలుగురు నిందితులు ఏ1 సురేష్, ఏ2 గంగాప్రసాద్, ఏ3 ఎస్.కె.ఆసీఫ్, ఏ4 ఎస్కె ఖాదీర్లను అరెస్టు చేసి కోర్టు హాజరుపర్చారు. కేసును విచారించిన కోరుట్ల జడ్జి పావని నలుగురు నిందితులకు ఆరు నెలల జైలు విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారు.

# కృష్ణవేణిలో గ్రీన్ డే వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 24 :** కోరుట్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం గ్రీన్డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రీన్ కలర్ డ్రెస్సులు వేసుకోని స్కూల్కు రాగా, విద్యార్థులకు పచ్చదనం పై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పచ్చదనం ప్రకృతికి అందం అని,పర్యావరణం, పచ్చదనం గురించి విద్యార్థులకు తెలియజేసేందుకు గ్రీన్డే వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు నిరంతరం కృషి




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 24 :** మెట్ పల్లి పట్టణంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు మున్సిపల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ అన్నారు. సోమవారం పట్టణంలోని 10వ వార్డులో ప్రజలకు తడి,పోడి, హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తడి, పోడి, హనికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేసి పట్టణంలో వాటిన మొక్కలకు వేయడం జరుగుతుందన్నారు. ఏమైనా క్షేత్రస్థాయిలో సమస్యలుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ప్రారంభమైందని. మెట్పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టే పారిశుద్ధ్య పనులపై ఫీడ్బ్యాక్ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నర్సయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# డా. శ్రావణిని కలిసిన జూజుల శ్రీనివాస్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణిని సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో బిసి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ను డా.శ్రావణి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇహ, పరలోక సాఫల్యత పిల్లలను హాఫీజే ఖురాన్ చదివిపించండి

**-జమియత్ ఆహ్లె హాదీస్‌కు హాఫీజోద్దీన్ ఖాద్రి అండగా నిలిచారు**

**-మక్తబ్ ఫజీలుల్ రహమన్ వార్షికోత్సవంలో ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేకరి,కరీంనగర్, ఫిబ్రవరి 24 :** ఇహ పరలోక సాఫల్యత కోసం ప్రతి ముస్లిం తమ పిల్లలను, ఇంగ్లీషు మీడియం తో పాటు ఖురాన్ చదివిపించి, హాఫీజే ఖురాన్ చేసేందుకు కృషి చేయాలని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. మదర్సా ఫజిలుల్ రహమాన్ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాల క్రితం జమియత్ అహిలే హదీస్ అంటే చిన్న చూపు చూసే వారిని, అహిలే హదీస్ కు చెందిన వ్యక్తి ఆకాలంలో చనిపోయిన సందర్భంలో ముస్లిం స్మశానవాటికలో ఖననం చేయనివ్వకుంటే ఆనాడున్న కౌన్సిలర్ సయ్యద్ హాఫీజోద్దీన్ ఖాద్రీ, జమీయత్ అహిలే హదీస్ కు వారికి మద్దతుగా ఉండి ముస్లిం స్మశాన వాటికలో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించేందుకు సేవలదించాలని గుర్తు చేశారు. షా సాహబ్ మొహాళ్లకు చెందిన దివంగత అబ్దుల్ సలాం నూర్ భాయి, అబ్దుల్ మజీద్ అనే వ్యక్తుల అలుపెరుగని కృషి, పట్టుదలతో జమియత్ అహిలే హదీస్ ను కరీంనగర్ కు తెచ్చారని, పేర్కొన్నారు. ఎక్కడైతే జమీయత్ అహిలే హదీస్ ను తిరస్కరించారో ఎంత ఇంత జమీయ హదీస్ మక్తబ్, మదర్సాల నుండి ఇదే ఆమె నగర్, షా సహాబ్ మొహల్లాలో పిల్లలు ఖురాన్ను పారాయణం చేస్తూ, ఇస్లాం పట్ల అవగాహనను పెంచుకుంటూ, ఆధ్యాత్మికత వైపు మరలడం హర్షనీయమన్నారు. మదర్సా ఫజిలుల్ రెహమాన్ ఏర్పాటు చేసి ఉచితంగా ఇస్లామిక్ విద్యను అందిస్తూ, తన సొంత ఖర్చుతో బిల్డింగ్ను సమకూర్చి అందులో ఇస్లామిక్ ధార్మిక పండితులను నియమించి వారికి జీతభత్యాలను అందిస్తూ, ముస్లిం పిల్లలు ఇంగ్లీష్ మీడియంతో సమానంగా ఇస్లామిక్ విద్యను, సాంప్రదాయాలను పాటుస్తూ, క్రమశిక్షణతో నైతిక విలువలతో కూడిన జీవితం గడిపేలా వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతున్న ఆసిఫ్ భాయ్ ని గులాం అహ్మద్ ప్రత్యేకంగా అభినందించారు. మహమ్మద్ అనస్, మహమ్మద్ అయాన్, అబూ సయీద్, అనబియా తక్రిమ్ నాజీరా ఖురాన్ పూర్తి చేశారు. వీరిని గులాం అహ్మద్ హుస్సేన్ అభినందించారు. ఈకార్యక్రమంలో మౌలానా ఆక్కాస్ మదని, మౌలానా ముజీబ్, మౌలానా అబ్దుల్ సమీ, మాజీ కార్పొరేటర్ శర్ఫుద్దీన్, హాఫీజుల్లా, సిరాజ్ రెహ్మాన్, మసియా భాయి, మౌలానా రిజ్వాన్, అబ్దుల్ రహీం, అబ్దుల్ హకీం, తదితరులు పాల్గొన్నారు.

# కామారపు గంగమ్మ సేవలు చిరస్మరణీయం

**-ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్, పిసిసి కార్యదర్శి రోహిత్ రావు**

**చురకలు విలేకరి,కరీంనగర్, ఫిబ్రవరి 24 :** రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప తల్లి కామారపు గంగమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ మేయర్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్, టీపీసీసీ కార్యదర్శి మేనేని రోహిత్ రావు అన్నారు. కామారపు చెన్నప్ప తల్లి గంగమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో.. రిషి ద ప్లే స్కూల్లో నిర్వహించిన సంతాప సభకు హాజరై గంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కామారపు చెన్నప్ప సోదరులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంచికి మారుపేరుగా అందరితో కలివిడిగా ఉండి తన కుమారులు విద్యాసంస్థలను నెలకొల్పి పేదల పిల్లలకు రాయితీతో కూడిన విద్యను అందించే సంకల్పంలో గంగమ్మ పాత్ర గొప్పదని ఆమె సేవలు చిరస్థాయిగా చిరస్మరణీయంగా మిగిలిపోతాయన్నారు. గంగమ్మ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కలిగించాలని



కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, సామాజిక కార్యకర్త ఆమీర్, రిషి స్కూల్ ఇన్చార్జ్ కామారపు కౌశల్, బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- టిడబ్ల్యూ జెఎఫ్ ఆధ్వర్యంలో నిరసన**

**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఫిబ్రవరి 24 :** గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత



ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల్లో ముఖ్యంగా ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త విధానం ద్వారా నైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని ప్రభుత్వమే భరించాలని అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రిలో అమలయ్యే విధంగా చొరవ చూపాలని కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఇప్పటికే రెండుసార్లు వాయిదా ఇప్పటికైనా వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్యోగుల రక్షణ మాదిరిగా ప్రత్యేక చట్టం తేవాలని మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుండి ఇంటి వరకు యాజమాన్యాల భద్రత వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ రాజు గౌడ్, పి గోపాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, దామెర రాజేందర్ ,డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిహెచ్ సోమ నరసయ్య, కే అశోక్, ఎల్ రఘుపతి, కార్యవర్గ సభ్యులు మంద రాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, రాజేందర్, సంపత్ రెడ్డి, ప్రపల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



**చురకలు విలేకరి,ముస్తాబాద్,ఫిబ్రవరి 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కౌలు రైతు జెల్లా దేవయ్య అప్పుల బాధతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..జెల్లా దేవయ్య గ్రామానికి సమీపంలో కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని అందులో వరి పంట సాగు చేశాడు.వరి సాగుకు నీరు అందక ఎండిపోవడం చూసి అప్పుల బాధ ఎలా తీరుతాయని తెలియక మనస్థాపానికి గురి అయ్యి పురుగుల మందుతాగి మరణించాడు. జెల్ల దేవయ్య వయసు సుమారు 51 సం,అతనికి భార్య పద్మ,కూతురు రేఖ,కొడుకు అజయ్ పిల్లలు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు- బైకు ఢీ.. ఒకరు మృతి




**చురకలు విలేకరి, ముస్తాబాద్,ఫిబ్రవరి 24 :** ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి స్వల్ప గాయాలయ్యా యి.ఈ సంఘటన తంగళ్ళపల్లి మండలం సారంపల్లి లో చోటు చేసుకుంది.స్థానికులు వెల్లడించిన వివరాలు..ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన నిశాంత్ (16)మరొకరిని బైక్ పై ఎక్కించుకొని బద్దెనపల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో అంకిరెడ్డిపల్లె రోడ్డు నుంచి హైవే ఎక్కుతుండగా హైదరాబాదు నుండి సిరిసిల్ల కు వెళ్తున్న బస్సు ఢీకొట్టడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.


# ఉచిత కంటి పరీక్ష శిబిరం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఫిబ్రవరి 24 :** 8వ డివిజన్ అలుగునూర్ డివిజన్ కార్యాలయంలో సిద్ధి ఐ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలుగునూర్ వాస్తవ్యులు డాక్టర్ వైవి రమణారెడ్డి రేడియాలజిస్ట్ మరియు వారి సతీమణి డాక్టర్ వై జ్యోతి ఆప్తమలజిస్ట్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి డివిజన్లో విశేషం స్పందన లభించింది ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిగా తమ స్వగ్రామంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ సిబ్బందికి మరియు డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**-ఎన్నికల ప్రచారంలో బిజెపి నేతలు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ఎడ్ల జోగిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 24 :** ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం లోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి,వారి సమస్యలనుగాలికి వదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్ట భద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని , నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితి లో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడు తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల,టీచర్స్ల సమస్యల కోసం కొట్లాడింది,ముఖ్యంగా 317 జీవోకు వ్యతిరేకంగా ఉద్యమించింది బిజెపియేనని చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

**-ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 24 :**

ఈనెల 27న జరిగే మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు.వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు.ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 24 :** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు యూత్ ఐకాన్ శీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నిత్యం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమైన దుదిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటి సభ్యులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ముత్తారం పిఏసిసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ,ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ముత్తారం మండల బీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్. మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు. బియ్యాని శివకుమార్ తూటి రఫీ లక్కం ప్రభాకర్ దాసరి చంద్రమౌళి గోవిందుల ఆనంద్ తాళ్లపల్లి కుమార్ సింగర్ వీణ సమ్మయ్య తాటిపాముల శంకర్ మల్యాల రాజయ్య,తీగల సత్యనారాయణ, తోడేటి శశి కుమార్, ఆకోజ్ అశోక్. యూత్ నాయకులు అను ప్రశాంత్, అనంతల రజనీకాంత్, సాదా స్వామి బర్ల రాజు, అనవేనా తిరుపతి, సాయి గౌడ్ ,ముఖ్య నాయకులు ముఖ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# పీర్ పహాడి దర్గా వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించిన లల్లు



**చురకలు ప్రతిని కమాన్ పూర్ ఫిబ్రవరి 24 :**

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు జన్మదినం సందర్భంగా రామగిరి మండలం బేగంపేట గుట్టపై గల పీర్ పహాడి దర్గా వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు యూసుఫ్ లల్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. జన్మదిన సందర్భంగా పీర్ పహాడీ దర్గా వద్ద స్వామివారికి పూలు సమర్పించి ప్రత్యేక పూజలను ప్రార్థనలను చేశారు. శీను బాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకు న్నారు. అనంతరం గుట్ట వద్ద స్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. రామగిరి మండలం బేగంపేట్ గ్రామంలో పీర్ పహాడి దర్గా గుట్ట పైన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు గారి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 24 :** ఈనెల 27న జరిగే శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో లౌకిక పార్టీగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.జిల్లాకు ఒక సైనిక్ స్కూల్, ఒక నవోదయ పాఠశాల తీసుకురాని బండి సంజయ్ మళ్లీ ఓటు వేయమని ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలు, పట్టబద్రులు, మేధావులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి.వి.నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 24 :** సుప్రీం కోర్టు తీర్పు మేరకు మాదిగలకు రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగల వర్గీకరణకు 9 శాతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మద్దతుగా ఉన్నామని తెలిపారు. మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి పరిగణంలోకి తీసుకొని చట్టపరంగా న్యాయం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో పట్టభద్రులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఇరుగురాల సంతోష్, అరికిల్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకుడు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 24 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లల్లు ఆధ్వర్యంలో సోమవారం స్వీట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి వద్ద పలువురు శీను బాబు పేరు అభిషేకం చేయించారు. శీను బాబు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో షౌకత్ ఖాన్, నల్లల్లి శంకర్, షేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు

**-హన్మాజిపేట స్కూల్లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు**
**-పూర్వ విద్యార్థుల జన జాతర 1949-2025 వజ్రోత్సవం - మహానందోత్సవం**
**-హన్మాజిపేట ఒడిలో 75 ఏళ్ల బడి పండుగ**
**-దశాబ్దాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు**
**-ఈ పాఠశాల నుంచి చదివి ఉన్నత స్థానాల్లో..**
**-కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్**
**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ రవీంద్ర గౌడ్ భావోద్వేగ ప్రసంగం**
**-హనుమాజీపేట ను సినారె మండలం గా ప్రకటించాలని డిమాండ్**



**చురకలు విలేఖరి,వేములవాడ, ఫిబ్రవరి, 24 :** వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వజ్రోత్సవ 75 వసంతాల వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. పదోతరగతి చదివిన అనంతరం కొన్నేళ్లకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మే శనం జరుపుకోవడం షరా మాములే. కానీ ఇక్కడ మాత్రం 75 వసంతాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు జరుపుకొని సుమారు రెండు వేలకు పైగా పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగి పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యుడు, స్వర్గీయ సి. నారాయ ణరెడ్డి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. నెల రోజులుగా 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల కోసం పూర్వ విద్యార్థులు కలవాలనే తపన తో కొంతమంది యువకులు, పూర్వ విద్యార్థుల పట్టుదల,శ్రమ, కళ నేడు నిజమైంది. సి.నారాయణరెడ్డి ప్రభుత్వ పాఠశాల కోసం మూడెకరాల సొంత స్థలాన్నిచ్చిన ఈ ప్రభుత్వ పాఠశాలలోనే ఈ మూడు తరాల వేడు కలు ముచ్చటగా జరిగాయి. హన్మాజిపేటతో పాటు దాదాపు పది గ్రామాల పూర్వ విద్యార్థినివి ద్యార్థులు, అప్పటి కొంతమంది అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు సన్మానం చేశారు. పాఠశాలలో చదువుకున్న పదోతరగతి విద్యార్థుల బృందం పరిచయ కార్యక్రమం నిర్వ హించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బడిని గుర్తుచేసుకుంటూ పోటాపోటీగా గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలు దిగారు. వజ్రోత్సవాల్లో చిన్నారుల ఆటపాట అందరిని అలరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు కార్యక్రమానికి హాజరు కాలేదు వారు వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సందేశాన్ని పంపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కు అభినందనలు తెలుపుతూ పంపించిన సందేశాన్ని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సభకు చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నుండి 2025 సంవత్సర వరకు 75 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకురావడం సంతోషకరమన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. వేములవాడ ఏఎస్పీ శేషా ద్రినిరెడ్డి హాజరై నిర్వాహకులను అభి నందించారు. కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల రవీంద్ర గౌడ్, భావోద్వేక ప్రసంగం అందరిని ఆకర్షించింది. ఆలోచింపజేసింది కూడా. హనుమాజీపేటలో బాలికల జూనియర్ కళాశాల సినారె పేరు మీద మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



**ఈ పాఠశాల నుంచి పైస్థానాలకు..**

హన్మాజిపేట జెడ్పీ హెచ్ ఎస్ లో చదివి ఎంతోమంది వివిధ రంగాల్లో రాణించారు. అందులో ప్రధానంగా గ్రామానికి చెందిన స్వర్గీయ రచయిత డా.సి. నారాయణరెడ్డి, శాతవాహన రిటైర్డ్ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ సంకశాల మల్లేశం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా, మరిపెల్లి ప్రభాకర్, రాజకీయరంగంలో జడ్పీ చైర్మన్ గా వెలుగొందిన తీగల రవీంద్ర గౌడ్, హైకోర్టు న్యాయవాదీ తీగల రాంప్రసాద్, తోపాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ పాఠశాల విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల్లో వెలుగొందుతున్నారు.

**వజ్రోత్సవాల విజయవంతానికి కృషి చేసిన ఆరు కమిటీలు**

75 వసంతాల వజ్రోత్సవ వేడుకల నిర్వహణ కోసం ఆరు కమిటీలను ఏర్పాటు చేశారు. కన్వీనర్ గా జంకే మల్లేశం తో పాటు కమిటీ ముఖ్యులుగా లాయక్ పాషా, మర్రిపెల్లి ప్రభాకర్, కొలిపాక నరసయ్య, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య లతోపాటు మరికొంతమందిని ప్రకటించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిసాయి.వజ్రోత్సవ వేడుకల సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. హాజరైన ప్రతి పూర్వ విద్యార్థులకు, అతిథులకు మేమెంటోళ్లు అందజేసి సత్కరించారు.

**భోజన సౌకర్యం ఏర్పాటుచేసిన1982 -83 బ్యాచ్**

వజ్రోత్సవ వేడుకలకు హాజరైన సుమారు రెండు వేల మంది పూర్వ విద్యార్థులు, అతిథులు, హాజరైన ప్రముఖులకు భోజన ఏర్పాట్లను 1982- 83 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులకు, అతిథులకు భోజన ఏర్పాట్లు చేసిన 1982-83 బ్యాచ్ కు నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని లాయక్ పాషా, తాటిపల్లి శ్రీనివాస్, దుర్గం పరశురాం, కొలిపాక శ్రీనివాస్ విజయవంతం చేయగా వారికి బ్యాచ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.





## మెజీషియన్స్ డే వేడుకలలో 'రాజా'కు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 24 :** గోదావరిఖని పట్టణానికి చెందిన ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆత్మీయంగా సన్మానించారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ (సీనియర్) జయంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న గోదావరిఖనికి చెందిన సీనియర్ మెజీషియన్ మేజిక్ రాజాను ఈ వేడుకలలో అతిథులు, సభ్యుల చేతుల మీదుగా పూలమాలలు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏ.దశరథం, జే. శ్రీనివాస్ రెడ్డి, మార్త రవి, కే.ఆనంద్, ఆర్.నారాయణ, అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం కళ్యాణ్, పీ.జయకర్, సభ్యులు జీ.రాజశేఖర్, బీ.వినయ్ లాజరస్, డీ.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సభకు తరలివెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 24 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి సభకు ఎల్లారెడ్డిపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టబద్రులతో కలిసి పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి అభ్యర్థి అల్ఫోర్ నరేందర్ రెడ్డి గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో జరిగిన బారీ సభకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టబద్రులతో కలిసి పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.ఏఎంసి చైర్మన్ సాబేర బేగం,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ,వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్,ఎల్లారెడ్డిపేట మాజి సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి ,తిమ్మాపూర్ సింగిల్ విండో ఉపాద్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ , డైరెక్టర్లు గుళ్ళపెళ్ళి లక్ష్మారెడ్డి,మెండె శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చాగౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిదర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, పొన్నాల మల్లారెడ్డి, కంచర్ల దేవయ్య, బాలయ్య, గంట ఆంజనేయులు గౌడ్, బాలచందర్ యాదవ్, మూర్తి వెంకటేష్ , శ్రీకాంత్ రెడ్డి, అనిల్ నాయక్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో నిందితుల అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 :** జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలో ఆదివారం ఆస్తి తగాదాలతో జంగిలి శ్రీనివాస్ అనే వ్యక్తిపై దాడి చేసి హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పోచమ్మవాడలో జంగిలి శ్రీనివాస్ అనే వ్యక్తిపై అతని చెల్లెల్లు భారతపు వరలక్ష్మి, వోడ్నాల శారదలు ఆస్తి తగాదాల విషయంలో కర్రలతో దాడి చేశారని, ఈ దాడిలో జంగిలి శ్రీనివాస్ మృతి చెందగా, ఇద్దరు నిందితులను పట్టుకొని సోమవారం రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 : ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల,అధికారుల సమస్యలన్నీ పరిష్కారామవుతాయని టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు లు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని టీ.ఎన్.జీ ఓ.ల జిల్లా సంఘ భవన్ లో పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు.కొద్ది రోజుల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రస్తుత ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలయిన పెండింగ్ డి.ఏ.లు, పీ.ఆర్.సీ, సీ.పి.ఎస్.రద్దు, ఈహెచ్ యస్ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల మరియు వివిధ శాఖల సమస్యలపై చర్చలు జరిపామన్నారు. ముఖ్యమంత్రి తాము చర్చించిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని,ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ,వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే మరో రెండు మూడు నెలల్లో పెండి బిల్లులు లేకుండా చేస్తామని ,



అన్ని సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే వచ్చే ఏప్రిల్ లేదా మే మాసం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా ఎల్.బి. స్టేడియంలో భారీ సదస్సు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామ న్నారు.టీ.జీ.ఉద్యోగ సంఘాల జేఏసీ ఎల్లప్పుడూ ప్రభుత్వం లో భాగస్వామ్యం గా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల కు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ను అభివృద్ధి పథంలో అగ్రగా మిగా చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం టీ.ఎన్.జీ.ఓ.ల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు టీ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యలను వివరిస్తూ పరిష్కారం కోసం టీ.ఈ. ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నేతలు చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు.టీ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,,గెజిటెడ్ అధికారుల జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు కందు కూరు రవి బాబు, పెన్షనర్ల అసోసి యేషన్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య,వివిధ సంఘాల ప్రతినిధులు ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టిజిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్య నారాయణ,తదితర రాష్ట్ర నాయకులని ఘనంగా సన్మానించారు.టీ గెజిటెడ్ అధికారుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ, టీ.ఈ.జేఏసి. జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు, పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,టీ.ఎన్.జీ.ఓ.కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, టిజిఒ జగిత్యాల జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,సహ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, క్లాస్ ఫోర్ సంఘం అధ్యక్షులు చంద్రయ్య, వేణు, టిఎన్జిఒ మరియు టిజిఒ నాయకులు జిల్లా,వివిధ యూనిట్ల,ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మహా శివరాత్రి జాతర ఉత్సవాలు

**-శ్రీ సాంబ శివనాగేశ్వరాలయంలో రుద్రాభిషేకం,రుద్రహోమం**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని సాంబుని గుట్టకు గల సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో మహా శివ రాత్రి జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సోమ వారం ప్రారంభం అయ్యాయి.శివ



దీక్షా స్వాములు, భక్తులు హాజరయ్యారు. ఈ నెల 25 మంగళ వారం ఉదయం మాతలచే కుంకుమ పూజ, గీతా హావన యజ్ఞం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించ నున్నామని ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి తెలిపారు. ఈ నెల 26 బుధ వారం ఉదయం మహా రుద్రాభి షేకం, మహా శివరాత్రి జాతర, సాయంత్రం గోధూళి సుమ హూర్తమున శివ పార్వతుల కళ్యాణం ఘనంగా, అంగ రంగ వైభవంగా నిర్వహించబడునని ఆయన సూచించారు. ఈ నెల 27 గురువారం మధ్యాహ్నం 12-05 గంటలకు నుండి రథోత్సవం ఘనంగా నిర్వహించ బడునని ఆయన పేర్కొన్నారు. భక్తులు, శివ దీక్షా పరులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నేతలు అధిక సంఖ్యలో పాల్గొని మహా శివ రాత్రి జాతర ఉత్సవాలను ఘనంగా విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

# గ్రాడ్యుయేట్ల మేనిఫెస్టోలో మంచి విజన్ ఉంది రాజేందర్ అన్న

**-గ్రాడ్యుయేట్ మేనిఫెస్టో బుక్లెట్ ను ముఖ్యమంత్రికి అందించిన వెలిచాల**

చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఫిబ్రవరి 24 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు రూపొం దించిన గ్రాడ్యుయేట్ మేనిఫెస్టోలో మంచి విజన్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్లో సోమ వారం సాయంత్రం పట్టభద్రుల సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను స్వయంగా రూపొందించిన గ్రాడ్యుయేట్ మేనిఫెస్టో బుక్ లెట్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అందజేశారు.ఈ సందర్భంగా మేనిఫెస్టో



బుక్ లెట్ ను ముఖ్యమంత్రి ఆసక్తిగా చదివారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో చాలా బాగుంది.. మంచి విజన్ తో రూపొందించారు.. పట్టభద్రుల ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ మ్యానిఫెస్టో ఒక రోడ్డుమ్యాప్ ల ఉపయోగపడుతుందని వెలిచాల రాజేందర్ రావును ప్రశంసించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. రాజేందర్ రావు రాజకీయాల్లో వినూత్నమైన , నూతన ఒరవడిని సృష్టించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన అంశాలను తమ ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని రాజేంద్రరావుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో రూపొందించిన ప్రతి అంశం పట్టభద్రులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో వాటన్నింటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడు తూ తను స్వయంగా రూపొందించిన పట్టభద్రుల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చదివారని పేర్కొన్నారు. ఇందులో మంచి విజన్ ఉంది వీటిపై అధ్యయనం చేసి అమలు చేసే విషయం పరిశీలిస్తామని పేర్కొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి తన మేనిఫెస్టోను గుర్తించి అభినందించడం గర్వంగా ఉందని రాజేందర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపులో తన పాత్ర ప్రముఖంగా ఉండేందుకే మేనిఫెస్టోను రూపొందించానని తెలిపారు. ఈ మేనిఫెస్టో కాపీని ప్రతి పట్టభద్రుడికి అందించేలా ప్రణా ళిక రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో రూపొందించిన అంశాలపై పట్టభద్రులు ఆసక్తి చూపిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలనే ఆలోచనలో పట్టభద్రులు ఉన్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి సీతక్క, ఎమ్మెల్యేలు నాయకులం దరికీ మేనిఫెస్టో కాపీలను అందజేశానని రాజేంద్రరావు తెలిపారు.

# హాస్పిటల్ హబ్‌గా మెట్‌పల్లి



**-కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

చురకలు విలేఖరి,మెట్ పల్లి, ఫిబ్రవరి, 24 : మెట్ పల్లిలో నూతనం గా ఏర్పాటు చేసిన సిరి పిల్లల హాస్పి టల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ఆదివారమ్ కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పాల్గొని హాస్పటల్ ను ప్రారంభించారు అనంతరామ్ ఆయన మాట్లాడుతు... మెట్పల్లి హాస్పిటల్ హబ్ గా అభివృద్ధి చెందడం ఆనందదాయకం అన్నారు. అనంతరం హాస్పటల్ నిర్వాహకులు ఎమ్మెల్యే కు నోట్ బుక్కులు పెన్నులు అందజేసారు ఈ కార్యక్రమములో మున్సిపాల్ మాజీ అధ్యక్షురాలు రాణవేణి సుజాత సత్యనారాయణ దంపతులు, ఆడెపు శివకుమార్,చిలుక బలరాం, హాస్పిటల్ నిర్వాహకులు డా.చిలుక చైతన్య దంపతులు,మాజీ కౌన్సిలర్లు ఆడెపు రాజ్ కుమార్,శివాజీ తదితరులు పాలుగొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 24 : ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సందర్శించి, పోలింగ్ సరళి నీ పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి ఆవంతరాలకు తావు లేకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని,విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. గత రెండు రోజులు లో పోస్టల్ బాలట్లకు గాను ,పురుషులు 101 మంది మహిళలు 26మంది, మొత్తం గా 127 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.